


శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు : 10


# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



# కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం
# రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి

అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు.

వసతి సౌకర్యాల కల్పనకు కృషి

స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ.





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్12:**

నారాయణపేట జిల్లా(కొడంగల్ నియోజకవర్గం) లోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోని మిగతా ఆరోగ్య కేంద్రాలకు (మోడల్) ఆదర్శంగా నిలవాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు అన్నారు.ఇటీవల కాలంలో కోస్గి సీ హెచ్ సీ కి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, మెయిల్, ఫిమేల్ సర్జికల్ వార్డు,ట్రై ఏజ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులోకి - మిగతా3లో

### పట్టణంలోని పెబ్బేరు, పానగల్ రోడ్డు విస్తరణ
# పనులు వేగవంతం చేయండి

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు పానగల్ వెళ్లవలసిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపాలిటీ, రోడ్లు భవనాలు, పబ్లిక్ హెల్త్ అధికారులతో రోడ్డు విస్తరణ పనులు, ఆయా మున్సిపాలిటీలలో పబ్లిక్ హెల్త్ ద్వారా పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణ పనులపై మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న కుటుంబాలలో ఇప్పటికే 23 కుటుంబాలకు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన అర్హులైన వారికి టిడిఆర్ కింద లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అందువల్ల రోడ్డు విస్తరణకు అడ్డుగా - మిగతా3లో



# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా మిలాద్ జూలూస్

**మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలతో సాగిన జులూస్**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న పిల్లలు,యువకులు**



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు.జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య పిల్లలు,యువకులు, పెద్దలు జెండాలను చేతబట్టి ప్రవక్త ప్రవచనాలతో భక్తితో ర్యాలీగా పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను భక్తితో ఆలపిస్తూ నిర్వహించినర్యాలీ ఆకట్టుకుంది.ర్యాలీ అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ వద్దా జెండా ఆవిష్కరణ ప్రత్యేక ఫాతిహాలు,ప్రవక్త ప్రవచనాలు,ఖసీదే బుర్దా షరీఫ్,నాత్-ఎ-పాక్ తో కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు,ముస్లిం సంఘాల బాధ్యులు,పెద్ద సంఖ్యలో యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి

మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం పాలిటెక్నిక్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించి నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మహబూబ్ నగర్ ప్రిన్సిపాల్ జీ. మోహన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కళాశాల ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి జీవితంలో సాంకేతిక విద్య చాలా అవసరం అని, చదువుతో పాటుగా ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయంతి ఎడ్యుకేషనల్ సొసైటీ మహబూబ్ నగర్ సభ్యులు బాలేశ్వర్, లక్ష్మీ కాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ యాకుబ్ , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం ఉన్న వారితో ప్రేమతో ఉండాలి

## -లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాలమేరకు శుక్రవారం పాలెం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్,పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసబిలిటీస్ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య ముఖ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ ఆర్య మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వ్యక్తుల పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలని అన్నారు.మన దేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టంలోని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు. వ్యక్తిగత హెూదా,గౌరవం,స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి వివక్ష చూపరాదని, వ్యక్తులలో ఉండే తేడాలను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలన్నారు. వైకల్యం గల వ్యక్తుల పట్ల హింసించిన,క్రూరంగా ప్రవర్తించిన, అసహ్యంగా మాట్లాడి,అగౌరవపర్చిన జైలు శిక్ష ఉంటుందన్నారు.



ప్రకృతి వైపరీత్యాలు ఇతర అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ భద్రత కల్పించాలని వారికి కూడా ఓటు హక్కు ఉంటుందని వారికి సంతాన ఉత్పత్తి, కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలని అన్నారు.వికలాంగులు తమ సమస్యల గురించి ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను వినియోగించుకోవాలని మరే ఇతర సమస్యలు,సందేహాలు ఉన్నా ఉచిత న్యాయ సలహాలు, సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి లబ్ధిపొందాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మొయినుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పెబ్బేరు, పానగల్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆలస్యం చేయకుండా వెంటనే నిర్మాణాలను తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఆక్రమణ చేసిన యజమానులకు నోటీస్ జారీ చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలని సూచించారు. పానగల్, పెబ్బేరు రోడ్డు విస్తరణకు సంబంధించి రోడ్డు పై ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లు మార్చే ప్రక్రియ మొదలు పెట్టాలని అందుకు అవసరమైన నిధులు విద్యుత్ శాఖకు బదలాయించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నిర్దేశించిన అలైన్మెంట్ ప్రకారం బి.టి. రోడ్డు వేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరును ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటికే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా వనపర్తి జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు. డ్రైన్, సెంటర్ లైట్, మినీ ట్యాంక్ బండ్, పార్కు, ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్ తదితర అభివృద్ధి పనులను నిర్ణిత గడువులో పూర్తి.చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సందర్భంగా పబ్లిక్ హెల్త్, రోడ్లు భవనాల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు వేశాక పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ వారు రోడ్డు ను తవ్వే చర్యలు ఉండకూడదని, ఏదైనా ముందుగానే సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ భాస్కర్ రెడ్డి, డి ఈ పబ్లిక్ హెల్త్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల ఇంజనీర్లు, తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

## వెంకటగిరి గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి..



దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి

నియోజవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో వీధి లైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అందుకు అధికారులు వెంటనే వీధిలైన్లను ఏర్పాటు చేయాలని శుక్రవారం గ్రామస్తులు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. అలాగే గ్రామంలో వీధి కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉన్నదని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసి వీధి కుక్కలను మున్సిపాలిటీ వారికి అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 15 మన్యంకొండలో అగ్నిగుండం

దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానంలో క్షేత్ర పాలకుడైన వీరభద్ర స్వామి ఆలయం వద్ద ఈనెల 15న నందికోల సేవ, వీరభద్ర సేవ, అగ్నిగుండం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని అర్చకులు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రజలు భక్తులు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## యాదమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..



దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి

మండల కేంద్రములో అనారోగ్యానికి గురైన దేవరకద్ర మండల దివంగత మాజీ ఎంపీపీ టప్ప చిన్నయ్య, సతీమణి యాదమ్మ ఆరోగ్యం బాగాలేక ఆమెను శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పరామర్శించారు.ఆ ల వెంబడి బి ఆర్ ఎస్ మండల నాయకులు దేవరకద్ర మండల అధ్యక్షుడు జట్టి నరసింహారెడ్డి దేవరకద్ర మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు బాలరాజ్ కర్ణం రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోబ్బలి ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు యుగంధర్ రెడ్డి చల్మారెడ్డి రాధాకృష్ణ నరేష్ రాఘవేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదాసి కురువకు ఎస్సీ సర్టిఫికెట్ మేము ఇవ్వలేదు

**మీడియా సమావేశంలో నర్వ తాసిల్దారు మల్లారెడ్డి**



**నర్వ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి, గురువారం మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగ వివరణ ఇచ్చారు, మాదాసి కురువ యువకుడికి ఈసీ సర్టిఫికెట్ జారీ చేశామని ఆరోపణలు పత్రికలో రావడం, సోషల్ మీడియాలో రావడంతో తమకు బాధాకరమైందని వివరణ ఇచ్చారు ,మాదాసి కురువకు ఎస్సీ సర్టిఫికెట్ నర్వ మండల తాసిల్దార్ కార్యాలయము నుండి ఇవ్వలేదని తెలిపారు, 2019లో ఆయన మాదాసి కురువ ఎస్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు పెట్టినప్పటికీ పూర్తిస్థాయి విచారణలో భాగంగా ఆయనకు సర్టిఫికెట్ ఇవ్వలేమని ఎండా సిమెంట్ కూడా జారీ చేయడం జరిగిందన్నారు, అంతకంటే ముందే ఆయన 2018 లోనే జాబ్ కు దరఖాస్తు చేసుకుని ర్యాంకు సాధించుకున్నట్లు తెలిపారు, అది సర్టిఫికెట్ ని మా ఆఫీస్ నుంచి అయితే ఇవ్వలేదన్నారు, ఈ విషయం తెలిసినప్పుడు నాతో వివరణ కోరుంటే వివరంగా చెప్పేవాడిని అనవసరంగా మమ్ములను బదులాము చేస్తున్నారన్నారు,

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి శివకుమార్ రెడ్డికి

# చిత్ర పట్టాలకు పాలాభిషేకం

**దామరగిద్ద సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**



దామరగిద్ద మండలంలోని దామరగిద్ద తండా గ్రామపంచాయతీ తండవాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి శివకుమార్ రెడ్డికి చిత్ర పట్టాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా దామరగిద్ద తండాలో భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం 14 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీస్కొని రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి మా రైతుల యొక్క బాధలను తెలుసుకొని 20 లక్షలు రూపాయలను నష్టపరిహారం ఇప్పించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపట్టాలకు పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు గోపాల్ నాయక్ శరణ్ నాయక్ శంకర్ నాయక్ దేవ్యా నాయక్ సేన్య నాయక్ హున్య నాయక్ శివ్య నాయక్ లాల్య నాయక్ కేశలమ్మ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి

-మొదటిపేజీ తరువాయి



వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను చూసి ఆప్యాయంగా పలకరించారు. ఆ చిన్నారుల తల్లులతో మాట్లాడి పిల్లలకు వచ్చిన డెంగ్యూ జ్వరం ఎన్ని రోజుల క్రితం నుంచి ఉందని, ఆస్పత్రిలో ఎన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. జ్వరం తగ్గేవరకు చాలా జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని తెలిపారు.కోస్గి సీ హెచ్ సీ పరిధిలో గ్రామాల వారీగా ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయనే వివరాల జాబితా ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ ను ఆదేశించారు.వాటితో పాటు రోజు వారి ఓపీ, ఐ పి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులు, కోస్గి ఆస్పత్రి వైద్య నిపుణులతో ఆమె రెండు గంటల పాటు సమీక్ష జరిపారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.సీ హెచ్ సీ పరిధిలో ఎన్ని పీహెచ్సీ కవర్ అవుతున్నాయని అడిగారు. ఎన్ హెచ్ ఎం ఎన్ సి డి లు లేవని ఎన్ సి డి ట్రైనింగ్ కోస్గిలోనే జరగాలని ఆదేశించారు. అలాగే బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కోస్గిలో ఏర్పాటు చేయాలన్నారు. స్క్రీనింగ్ క్యాంప్ ఈ నెల 17 నుండి ప్రారంభించాలని బ్రెస్ట్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ గురించి తెలుసుకున్నారు.ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని, ట్రైనింగ్ అయిన నర్సింగ్ వాళ్ళ ల్యాబ్ లో ఎన్ని టెస్టులు చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసీజీ మిషన్ ఉందని,అలాగే డెంటల్ సర్వీస్, ఎక్స్ రే, డెర్మటాలాజీ, ఎల్.ఎఫ్.టి, ఈఎన్టీ సర్వీస్ ఆప్తాలమాజీ సేవలు అందించేందుకు సమీపంలోని ఆసుపత్రుల నుంచి వారానికి ఒక రోజు ఆయా విభాగాల వైద్య నిపుణులను రప్పించి సేవలు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఫార్మసీలో కూడా సిస్టం ఎంట్రీ కావాలన్నారు.జనరిక్ స్టోర్ ఉందా లేదా అని అడిగారు. ప్రైవేట్ ఆస్పత్రుల ఎంప్యానల్ కచ్చితంగా చేయాలన్నారు.కోస్గి సీ హెచ్ సీ కి ఇంకా ఏమైనా రిక్వైర్ మెంట్స్ ఉంటే చెప్పాలని, సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్ష లో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టి జి ఎం ఎస్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఈడీ కౌటిల్య, సిఐఓ మంజునాథ్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్ ఖాన్, ఐ టీ ఈ అండ్ సీ అధికారి యశ్వంత్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్యులు అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## బున్యాదిపురం గ్రామంలో మంచినీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

**పెబ్బేరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**





బునియాదిపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల మోటార్ చెడిపోవడంతో బీసీ కాలనీలో మంచినీటి సమస్య ఏర్పడగా ఇట్టి సమస్యపై బునియాధి పురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో రోజా దృష్టికి మరియు ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొత్త మోటారును మరియు స్టార్టర్ ను ఇప్పించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు అట్టి కొత్త మోటారును గ్రామ కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి ఫిట్ చేయించడం జరిగింది బునియాదిపురం గ్రామ ప్రజలు . ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమం లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరి నరేందర్ , వనం మల్లేష్ యాదవ్ ,శ్యాంసుందర్ ,గుడిసె మహేష్ ,రామకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సద్గురు త్యాగరాజ స్వామి వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం




**పెబ్బేరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** తెలంగాణ త్యాగరాజ స్వామి వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యం లో రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన దేవన్న గారిని,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన దొడ్ల దయానంద్ రాష్ట్ర జెనరలిస్ట్ కౌన్సిల్ మెంబర్ గా ఎంపికైన సీనియర్ పాత్రికేయ డు నారాయణదాసు శ్రీనివాస్ తెలంగాణ మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ నాయి, ఉమ్మడి పెబ్బేరు మండలం ప్రధానకార్యదర్శి సన్నాయిల రంగస్వామి నాయి,గౌరవ అధ్యక్షులు వేం గడ్డ శ్రీనివాసులునాయి, ఉపాధ్యక్షులు పరమేశ్ నాయి, కోశాధికారి చంద్రయ్య నాయి బీచ్ పల్లి , కార్యవర్గ సభ్యులు రమేష నాయి,గోపాల్, రామాంజనేయులు, వరదరాజు, జ్ఞానేశ్వర్, వినయ్, రమేష్ సత్యనారాయణ, జితేంద్ర , కృష్ణా, మరికొంత మంది నాయి సోదరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలి

## -పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమాల్ని తీవ్రం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ప్రమాదవశాత్తు, మరియు సహజ మరణం చెందిన క్లెయిమ్లను ఇన్సూరెన్స్ కంపెనీకి తాకట్టుపెట్టిన ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నాగర్ కర్నూల్ లో జరిగిన ఏఐటీయూసీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచన బాధాకరమని,లేబర్ డిపార్ట్మెంట్ గుట్టు చప్పుడు కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి బీమా పేరుతో 250 కోట్ల రూపాయలు ఇవ్వడం దుర్మార్గమని ఆరోపించారు. 2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయని, ఇప్పుడు కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంత-వరకు సమంజసమని అన్నారు. రాష్ట్రంలో 15 లక్షాకుపైగా మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో నమోదై ఉన్నారని, బోర్డు ద్వారా చెల్లిస్తున్న డబ్బులు లేబర్ డిపార్ట్మెంట్ చేతులు దులుపుకొని బీమా కంపెనీకి అప్పుజరెన్యువల్ గ్యాప్ పేరుతో క్లెయిమ్ నిలిపివేయడం విచారకరమని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు క్లైములు భీమా కంపెనీకి అగ్రిమెంట్ వెంటనే రద్దు చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మారేడు శివశంకర్, చిన్నపాగ శ్రీనివాసులు, దాంగట్ల వెంకట్ స్వామి, రవీందర్, సిద్దేశి విజయ్, సురేష్, సింగోటం, నరసింహ, మేస్త్రిలు, కార్మికులు పాల్గొన్నారు.

## మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్

# హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్12:**

నారాయణపేట జిల్లా మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా చొంగ్తూ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి రోగులతో వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలో కలెక్టర్, స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ముఖ్య అధికారులతో ఆస్పత్రి అభివృద్ధి, ప్రగతి,అవసరమైన వసతి సదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు. బిల్డింగ్, డ్రగ్స్ పెసిలిటీ, ఎన్ సీ డి స్క్రీనింగ్, టీబీ టెస్ట్, తదితర వాటి గురించి చర్చించారు. ఆస్పత్రికి వెయిటింగ్ కుర్చీలు,బెడ్స్,అవసరమని ఆర్ ఎం వో పావని కోరారు. ఇంకా ఏమైనా అవసరమా ఉంటే ప్రతిపాదనలు పంపించాలని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా సూచించారు. మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మద్దూరు మండల ప్రజలు కోరారు.

## దసరా పండుగ వరకు కోర్టు ఏర్పాటు చేయండి..

**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**



దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో దసరా పండుగ వరకు కోర్టు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి శుక్రవారం లా సెక్రటరీ పాపిరెడ్డిని కోరారు. కోర్టు ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దసరా పండుగ వరకు కోర్టు ఏర్పాటు చేసే విధంగా తాము చర్యలు తీసుకుంటామని లా సెక్రటరీ పాపిరెడ్డి, సానుకూలంగా స్పందించారు.

## అమ్మ పేరిట ఒక మొక్క నాటుదాం



**ప్రజా జ్యోతి/సెప్టెంబర్/12/2025** కృష్ణ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల పాఠశాలలో శుక్రవారం భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఏక్ పేడ్ మా కే నామ్(ఒక మొక్క అమ్మ పేరున) కార్యక్రమంలో భాగంగా మేగా ప్లాంటేషన్ నిర్వహించడం జరిగింది. 1నుండి 5వ తరగతి వరకు నిర్మాణాత్మక మూల్యాంకనంలో తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాల యందు ఉత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి ర్యాంకు విద్యార్థులతో వారి తల్లుల పేర్ల మీద మునగ, మిక్సిడ్ రాయల్ గ్రీన్ మరియు అశోక మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం కోసం గ్రామ పంచాయతీ సహకారంతో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాద్యాయ బృందం, హెల్త్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే

**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**





తెలంగాణ రికగ్నైజడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సౌజన్యంతో నాగర్ కర్నూల్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,జనరల్ సెక్రటరీ బాలరాజు,ట్రెజరర్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రయివేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డి.ఈ.ఓ కు విన్నవించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్,గౌరవ అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి,జిల్లాలోని తాలుకాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకోవాలి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**



ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం హన్వాడ మండలం వేపూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకున్న పావని తో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మాణం చేసుకున్నారు? 540 చదరపు అడుగులలో నిర్మాణం చేశామని పావని కలెక్టర్ కు తెలిపారు. దశలవారీగా నిర్మాణం ననుసరించి అకౌంట్లో డబ్బులు జమ అయినవా? ఇప్పటివరకు రెండు విడతల్లో డబ్బులు వచ్చాయి మేడం అని పావని తెలిపింది. పావని ఇంటి లోకి వెళ్ళి గోడలు, స్లాబ్ వరకు పూర్తయిన ఇంటి నిర్మాణం పనులు పరిశీలించారు. నిర్మాణం తీరు పరిశీలించిన కలెక్టర్ ఇల్లు చాలా అందంగా నిర్మాణం చేసుకున్నారు అని కలెక్టర్ అన్నారు. పావని కుటుంబ సభ్యులు, పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారురాలు పావని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు ముందు గుడిసెలో నివసించినట్లు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, గ్రామంలో ఇండ్లు మంజూరు అయినవి, ఇంటి నిర్మాణం గ్రౌండి%శీ%గ్ అయినవి, కానివి తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ చేయని ఇండ్లను త్వరగా నిర్మాణం ప్రారంభించేలా చూడాలని ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఆయుష్ ఆరోగ్య మందిరం ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయుష్ ఆరోగ్యం మందిరం సిబ్బంది సంఖ్య? రోజు ఓ పి. కి ఎంత మంది వస్తున్నారు తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆయుష్ ఆరోగ్య కేంద్రం మందిరం చుట్టూ చెత్తచెదారం గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామం మొత్తం క్లీన్ గా లేదని, చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం లేకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వ్యాపిస్తాయని పంచాయతీ సెక్రెటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్ లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ విధులకు సరిగా రావడం లేదు మాకు చాలా ఇబ్బందిగా ఉంది అని గ్రామస్థులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్ కు వెళ్ళిన కలెక్టర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ విధులకు హాజరు కాక గైర్హాజర్ అయ్యారని తెలుసుకున్నారు. జిల్లా వెటర్నరీ అధికారితో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిన లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. వెటర్నరీ సబ్ సెంటర్ ముందు వేసిన మట్టిని లెవలింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శిలివర్థం సైదులు**




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని మండల కార్యదర్శి వర్ధం సైదులు అన్నారు శుక్రవారం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులు శివకుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు రాములు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంతర్జాతీయంగా జాతీయంగా కమ్యూనిస్టు విలువలను కమ్యూనిస్టుల గొప్పతనాన్ని తెలియజేసేందుకు తన వంతు కృషి చేశారని అన్నారు విద్యార్థి నాయకుడిగా ఇందిరా గాంధీ యొక్క ఎమర్జెన్సీలో ఆమెపై చేసిన పోరాటం జేఎన్యు అధ్యక్షురాలుగా రాజీనామా చేసేంతవరకు విడిచిపెట్టలేదని అన్నారు యూపీఏ, ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడని అన్నారు ప్రస్తుతం ఉన్న రాజకీయ అనిశ్చితిలో ఏచూరి గారు లేకపోవడం తీరని లోటని అన్నారు ప్రజా సమస్యలపై పాసిస్టు విధానాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించినప్పుడే ఏచూరి కి ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు నిర్మల మల్లేష్ సీనియర్ నాయకులు రాములు శివకుమార్ మల్లేష్ కృష్ణ లక్ష్మణ్ చిట్టమ్మ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ టెన్త్‌లో చేరిన... లక్ష్మీపల్లి ఎంపిసి చైర్మన్ అరుణ

**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**





మండల పరిధిలోని లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఎ ఎ పి సి) చైర్మన్ వాకిటి అరుణ శుక్రవారం ఓపెన్ టెన్త్ లో చేరి అందరికీ ఆదర్శంగా నిలిచారు. లక్ష్మీపల్లి కి చెందిన వాకిటి అరుణ రెండు దశాబ్దాల కిందట ప్రాథమిక పాఠశాల లక్ష్మీ పల్లిలో రెండవ తరగతి వరకు చదివి మధ్యలోనే బడి మానేసింది. అయితే అదే గ్రామానికి చెందిన వెంకటేష్ తో అరుణకు వివాహం జరుగగా ఆ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలు లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. కాగా గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు వ్యవహరిస్తున్న వాకిటి అరుణ ఏడాదిన్నర కిందట లక్ష్మీపల్లి లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ( ఎ ఎ పి సి) చైర్మన్ గా ఎన్నికై కొనసాగుతున్నారు. ప్రతి గ్రామంలో చదువుకు దూరమైన వారిని గుర్తించి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ లో చేర్పించాలని యం పి డి ఓ శ్రీనివాస్ రావు, యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ జి హెచ్ యం నాగేంద్రమ్మ ల ఉపాధ్యాయులకు ఇచ్చిన పిలుపు మేరకు లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ యం కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి లు ఈ విషయంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. హెచ్ యం , ఉపాధ్యాయుల ప్రేరణ, ప్రోత్సాహంతో ఎ ఎ పి సి చైర్మన్ వాకిటి అరుణ ఓపెన్ టెన్త్ లో చేరతానని ముందుకు వచ్చి దేవరకద్ర లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని ఓపెన్ టెన్త్ కో ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి సమక్షంలో పదవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్నారు. కాగా ఓపెన్ టెన్త్ లో చేరిన వాకిటి అరుణకు ఉపాధ్యాయులు నోటు పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందజేసి అభినందించారు.

## వెంకటాయపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనంకు భూమి పూజ..



**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**



మండల పరిధిలోని వెంకటాయపల్లి లో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన గ్రామపంచాయతీ భవనముకు శుక్రవారం అధికారులు భూమి పూజ చేశారు. నూతన గ్రామపంచాయతీ కి 20 లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ వైస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి వీరేష్, పంచాయతీ సెక్రెటరీ శివ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**



2025- 26 వానాకాలం సీజన్, అక్టోబర్ రెండవ వారం లో రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో వానాకాలం 2025- 26 మార్కెటింగ్ సీజన్లో పత్తి కొనుగోళ్లపై సి.సి.ఐ,మార్కెటింగ్, జిన్నింగ్‌గిల్లుల యజ మానులు, అగ్ని మాపక శాఖ, తూనికలు, కొలతలు శాఖ, పోలీస్, సంబంధిత అధికారుల తో ముందస్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 26 వానాకాలం సీజన్ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న దృష్ట్యా పత్తి కొనుగోలు కు జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోలుకు నాలుగు జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేయనున్నట్లు, మహబూబ్ నగర్ లో ఒకటి, జడ్చర్లలో మూడు జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేయనున్నట్లు మార్కెటింగ్, సి.సి.ఐ అధికారులు వివరించారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సి.సి.ఐ ఈ సంవత్సరం నుండి కొత్తగా కిసాన్ - కపాస్ అప్ ప్రారంభించారని, ఇట్టి అప్ ద్వారా రైతులు వారి యొక్క పంట ఉత్పత్తి ని నమోదు చేసుకోవడం తో పాటు మిల్లు దగ్గర పంట విక్రయించడానికి ముందుగా ఈ అప్ ద్వారా స్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు కిసాన్ - కపాస్ అప్ పై రైతులకు అవగాహన కలిగించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి క్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పత్తి కొనుగోళ్లకు సి.సి.ఐ కేంద్రాలకు వచ్చిన రైతులు తప్పనిసరిగా తమ యొక్క ఆధార్ కార్డును మొబైల్ నంబరుతో మరియు బ్యాంకు ఖాతా నంబరుతో వేలి ముద్రల ద్వారా నవీకరణ (ఆధార్ అతెంటికేశన్ ) చేయించుకోవాలని తెలిపారు. పత్తి రైతులు తమ యొక్క పంటను దళారులకు అమ్ముకోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకొని వానాకాలం సీజన్ కు పత్తి మద్దతు ధర రూ.8110/ పొందాలని అన్నారు. జిల్లాలో 80,531 ఎకరాల్లో పత్తి సాగు కాగా 7,83,170 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి అన్ని జిన్నింగ్ మిల్లులు సందర్శించి, పరిశీలించి అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, జాగ్రత్తల పై జిల్లా మార్కెటింగ్ అధికారికి ఎన్ ఓ సీ నీ అందించాలని ఆ తదుపరి మాత్రమే జిన్నింగ్ మిల్లులు కొనుగోలు కేంద్రాలు నోటి పై చేయాలని ఆదేశించారు. అలాగే తూనికలు కొలతలు శాఖ జిన్నింగ్ మిల్లులలో ఉన్న వే బ్రిడ్జి పరిశీలించి ధృవీకరణ చేయాలని ఆదేశించారు. సి.సి.ఐ అధికారులు తగినంత సిబ్బందిని జిన్నింగ్ మిల్లులు వద్ద నియమించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని , అతి తొందరలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. పోలీస్ శాఖ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ డా.ఏనుగు నరసింహ రెడ్డి, అదనపు ఎస్.పి.రత్నం, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, , సిసిఐ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారి రవీందర్, జిన్నింగ్ మిల్లులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల మహబూబ్ నగర్ లో మెగా జాబ్ డ్రైవ్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

హెచ్ సి ఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లాలో ఐ టీ సాఫ్ట్‌వేర్ రంగం లో నిర్వహిస్తున్న టెక్ బీ కార్యక్రమం కోసం 2024-2025 విద్యా సంవత్సరంలో ఎంపిసి మరియు బైపిసి, సీఈసీ, హెచ్.ఈ.సి, వొకేషనల్ పూర్తి చేసిన వారు 75 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు ఈ నెల సెప్టెంబర్ 13 న ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల మహబూబ్ నగర్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కౌసర్ జహాన్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు

1)పదో తరగతి మెమో, 2)ఇంటర్ మార్క్స్ షీట్, 3)ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406, 7981834205 లో సంప్రదించాలని సూచించారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**



జిల్లాకు వచ్చిన 600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అన్ని మండలాలకు సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల తో కలెక్టర్ యూరియా పంపిణీ పై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. అన్ని మండల స్టాక్ పాయింట్లకు యూరియా సరఫరా చేసి మండలం లో ఏ గ్రామంలో రైతుకు యూరియా అందలేదో వారికి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల్లో టోకెన్ లు జారీచేసి యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టోకెన్ తీసుకున్న రైతు సంబంధిత డీలర్ వద్దకు వెళ్ళి యూరియా తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డా.ఏనుగు నరసింహ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం తమ సేవలను గుర్తించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల నిరవధిక సమ్మె

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**




గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి వర్కర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలని ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు 14 గంటలు పనిచేసిన పనికి తగ్గ గుర్తింపు గౌరవం లభించడం లేదని ప్రభుత్వం తమ సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం దగ్గర గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల వర్కర్లు మాట్లాడుతూ మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు పాత పద్ధతిలో జీతాలు ఇవ్వకుండా జీతాలు తగ్గియడం జరిగింది .మాకు పాత పద్ధతిలో జి తాలు ఉద్యోగ భద్రత కల్పించాలని టైం స్కేల్ ఇవ్వాలని వర్కర్లు ఎవరైనా మరణించిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని రిటర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆరు నెలలకు ఒక్కసారి జీతాలు వస్తున్నాయని చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు రావడం చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ప్రతినెలా జీతం వచ్చేలా చర్యలు తీసుకొని మెనూ ప్రకారం పని భారం పెరిగింది పనికి తగ్గ వేతనం చెల్లించి వారానికి ఒకరోజు సెలవు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో పాల్గొన్న వారిలో సురేష్ రజిత పాల్గొన్నారు

## పెద్దకాడుమూరు హైస్కూల్లో పేరెంట్స్ సమావేశం



నర్వ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి

నారాయణపేట జిల్లా నర్వ మండలం పెద్ద కడమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ సమావేశానికి వచ్చిన జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ కి వచ్చిన సమాచారం మేరకు నర్వ మండల్ , పెద్ద కడుమూరులో జిల్లా పరిషత్ హై స్కూల్ సంబంధించిన పిల్లలు స్కూల్ కి రెగ్యులర్గా వెళ్ళట్లేదు అన్న సమాచారం మేరకు గ్రామంలో నీ డ్రాప్ అవుట్ విద్యార్థు లా ఇండ్లను %+ఎవీ% భాగ్యలక్ష్మి , గ్రామ పంచాయతీ సెక్రెటరీ అర్జున్, సి ఆర్ పి నరసింహులు . చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జిల్లా కోఆర్డినేటర్ నరసింహులు , సూపర్వైజర్ బాలరాజ్ గారి ఆధ్వర్యంలో పేరెంట్స్ కీ కౌన్సిలింగ్ ఇచ్చి 16 మంది పిల్లలను స్కూల్ కి పంపించడం జరిగింది. తదుపరి జిల్లా పరిషత్ స్కూల్లో నీ పిల్లలకి చైల్డ్ రైట్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.

## అంగన్వాడి భవనం కోసము భూమి పూజ చేసిన అధికారులు..



దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి

మండల పరిధిలోని గూరకొండ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం అధికారులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ భవన నిర్మాణం కోసం 12 లక్షలు నిధులు మంజూరు అయినట్లు నాయకులుతెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో అధికారులు అంగన్వాడి భవన నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రావు, ఏ ఈ రవీందర్, పంచాయతీ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాసరి పంతులు ఉషానప్ప మరియు రామ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేనప్ప, జి అశోక్ కుమార్,కొండారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ అమలుకు ప్రణాళికలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )

ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలుకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రణాళికలు రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మహబూబ్ నగర్ జిల్లా గిరిజన శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు ( బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్ ) మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 10 నుండి 12వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని మయూరి ఎకో పార్కులో నిర్వహించారు. శు క్రవారం శిక్షణ ముగింపు కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో శిక్షణ పొందిన వివిధ శాఖల బ్లాక్ మాస్టర్ ట్రైనర్ లు గ్రామాల్లో శిక్షణ నందించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఏడుగురు డి.ఎం.టి. (డిస్ట్రిక్ మాస్టర్ ట్రైనర్స్) చేత రెండు గ్రూపులుగా విభజించి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఆది కర్మయోగి అభియాన్ అనేది కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఒక జాతీయ కార్యక్రమం. దీని ద్వారా ఎన్నుకున్న 25 గిరిజన గ్రామాలలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఉద్దేశించబడింది. జిల్లా స్థాయిలో 10 మండలాల నుండి ఏడుగురు ప్రధాన ప్రభుత్వ శాఖలు (విద్య, ఆరోగ్య, అటవీ, గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ) 70 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్రక్రియ 10 మండలాల్లో గ్రామస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల మధ్య



సమన్వయంతో గ్రామ స్థాయిలో సింగిల్ విండో సేవ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, ఆశ, అంగన్వాడి, పంచాయతీ కార్యదర్శులు, యువ సంఘాలు తదితరులు భాగస్వామ్యంతో గ్రామ సమస్యలను, వనరులను గుర్తించి ఆ గిరిజన గ్రామ ప్రజల అవసరం మేరకు భవిష్యత్తు ప్రణాళికను తయారుచేసి దానిని అమలుపర చుటకు అందరిని భాగస్వాములు చేసి అభివృద్ధి కొరకు పాటుపడడం జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలోని మూడవ రోజున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సందర్శించి ప్రభావవం తంగా కార్యక్రమాన్ని చివరి వరకు కొనసాగించడానికి ఆదేశించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రబారి ప్రదీప్ సింగ్, డిటిడిఓ కే.జనార్ధన్, మిషన్ భగీరథ డి.ఈ.ఈ. అర్చ న, ఈ.ఓ. గ్రేడ్-1 ఉమెన్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రసన్న, హెల్త్ ఎడ్యు కేషన్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ హనుమంత్, డి.టి.డి.ఓ. సీనియర్ అసిస్టెంట్ జమీల్ ఉర్ రెహమాన్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ హర్షవర్ధన్ గౌడ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బి.లక్ష్మీకాంతరావు, డి.ఆర్.డి.ఏ. అడ్మిన్ అసిస్టెంట్ సునీల్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో చేపట్టిన మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )




ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి లలో చేపట్టిన మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కె.జి.బి.వి లు, ఎస్.సి, ఎస్టీ, బి.సి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, చిల్డ్రన్ హోమ్స్ లో ఏమైనా రిపేర్లు వుంటే చేయించుకోవాలని. బాత్రూములు, తలుపులు, కుళాయిలు, పైపులు, కిచెన్, డైనింగ్ హాల్ రిపేర్లు చేయాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి భవనాల నిర్మాణం, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు ఎంత వరకు నిర్మించారని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బాత్రూమ్ లలో చీకటి లేకుండా వెలుతురు, గాలి ఉండేలా నిర్మించాలని. రిపేర్లు, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, ఆర్సిఓ లు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

ఉమామహేశ్వర క్షేత్రానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా

ఐదు లక్షల చెక్కు అందజేత



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ కవర్గం రంగాపూర్ గ్రామం సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు గావించారు. శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా ఉమామహేశ్వర ఆలయం వద్ద చేరుకోగా.. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు చైర్మన్ మాధవరెడ్డి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు గణపతి పూజా తో పాటు అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. జన్మదినోత్సవం సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వదిం చారు. తదనంతరం కీర్తిశేషులు తిప్పర్తి రుక్మా రెడీ, తిప్పర్తి పద్మ జ్ఞాపకార్థం మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి ఆలయం వద్ద రూమ్ నిర్మాణానికి 5 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదగా చైర్మన్ బీరం మాధవరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో అర్చకులతో పాటు చైర్మన్ మాధవరెడ్డి ఉమామహేశ్వరం ఆలయ ఈవో శ్రీనివాసరావు కాంగ్రెస్ శ్రేణుకు తదితరులు పాల్గొన్నారు

# నేడు గద్వాలకి కేటీఆర్ రాక

**గద్వాల జిల్లాలో కారు గాడి తప్పడంతో మళ్లీ గాడిలో పెట్టబోతున్న కేటీఆర్**

**కేటీఆర్ రాకతో మాజీ ఎంపీపీలు,కౌన్సిలర్లు,సర్పంచులు భారీగా చేరికలు**



**గద్వాల(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో కారు గాడి తప్పడం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయోమయంలో ఉండగా మళ్లీ వారినంత గాడిలో పెట్టడానికి జోగులాంబ గద్వాల జిల్లా కి తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గద్వాలకు రాక, కేటీఆర్ రాకతో మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు కౌన్సిలర్లు గద్వాల జిల్లాలో భారీగా చేరికలు ఉంటాయని గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు తెలిపారు.బాసు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చినటువంటివి హామీలు ఏమాత్రం నెరవేర్చకపోవడంతో ప్రజలంతా అసంతృప్తితో ఉండగా,గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో గెలిచి, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏకము చేయడానికి కేటీఆర్ గద్వాలకు రావడం జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు అంటూ అసంతృప్తితో ఉన్నారు.రాబోయే రోజుల్లో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మళ్లీ టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఏమాత్రం ప్రజలకు ఉపయోగకరం లేదు అని తెలిపారు.కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బాసు హనుమంతు నాయుడు కార్యకర్తలకు,ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రజా పాలన పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అంకితమిచ్చిన రచయిత ముచ్చర్ల దినకర్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** మన ప్రజాపాలన ప్రగతి వైపుకు తెలంగాణ పయనం అనే పుస్తకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తననివాసంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం పుస్తక రచయిత, తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు ముచ్చర్ల దినకర్ తాను రచించిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంకితం ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 20 నెలల్లో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం చెపట్టిన కార్యక్రమాలను పుస్తకరూపంలో తీసుకురావాడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దినకర్ ను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2023 డిసెంబర్ 7న,ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,నాటి నుండి చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయడం కోసం 18 నెలల పాలనపై వివిధ పత్రికల్లో రాసిన 18 వ్యాసాలతో ఒక పుస్తకంగా ప్రచురించడం జరిగిందని దినకర్ అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా దేశంలో కులగణనకోసం తెలంగాణ ప్రభుత్వం ముందువరసలో ఉందని, దేశం మొత్తానికే దిక్సూచి అయిన తెలంగాణలో కులగణన,బీసీ డిక్లరేషన్ బిల్లు చారిత్రక నిర్ణయం, మూడదశాబ్దాల పోరాటం ఎస్సీవర్గీకరణ అమలు యంగ్ ఇండియా, వరికిబోనస్, పాటకుపట్టాభిశేఖం, మామ్మనూరు ఎయిర్ పోర్టు, మూసి మణిహారం, హైడ్రాను స్వాగతిస్తున్న తెలంగాణ,కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చాల్సిందే,ప్రపంచ అందాల పోటీల తోపాటు ప్రభుత్వం కార్యక్రమాలను ఈ పుస్తకరూపంలో తెలియజేయడం జనరిగిందని దినకర్ అన్నారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పుస్తక రచయిత ముచ్చర్ల దినకర్ పాల్గొన్నారు.

### నూతన గ్రామ పాలన అధికారుల బాధ్యత స్వీకారం.



**వెల్దండ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** వెల్దండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ దరఖాస్తుల పరిశీలన, పంచాయతీల పరిష్కారం, గ్రామానికి చెందిన చెరువులు కాలువల పరిశీలన మరియు రక్షణ, ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం వంటి పలు రకాల విధుల నిర్వహణకు నూతనంగా గ్రామ పాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ చేతుల మీదుగా బొల్లంపల్లి గ్రామానికి శోభ, కొట్ర గ్రామానికి వినయ్, చెర్కూర్ గ్రామానికి ఆంజనేయులు, ముత్తమ్మ వెల్దండ గ్రామానికి కిషన్ ప్రసాద్, అజిలాపూర్ గ్రామానికి రమేష్ బాబు, పెద్దాపూర్ గ్రామానికి శ్రీలత బాధ్యత అనుమతి పత్రాలను పొందారు. కార్యక్రమంలో డి.టి కిరణ్ కుమార్, ఆర్. ఐ. శంకర్ నాయక్ పాల్గొన్నారు.

### జమ్ములమ్మ చెరువులో గుర్తు తెలియని శవం



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం శుక్రవారం 10 వ బెటాలియన్ రిజర్వు ఇన్స్పెక్టర్ ఏమ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ డిఆర్ఎఫ్ సిబ్బంది 10వ బెటాలియన్ ట్రైనింగ్ లో భాగంగా జమ్ములమ్మ చెరువులో బోటింగ్ ప్రాక్టీస్ సమయంలో గుర్తు తెలియని శవాన్ని కనుగొన్నారు.ఈ విషయం తెలుసుకున్న 10 వ బెటాలియన్ కమాండెంట్ జయరాజు జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు కి తెలియజేశారు.ఎస్ పి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ అక్కడికి చేరుకుని,ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సహాయంతో శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్,ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక - బిక్కుమాండ్ల శ్రీనివాసులు...



**వెల్దండ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బిక్కుమాండ్ల శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి పాలాది సంతోష్, కోశాధికారి జూలూరు సైదులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు అంజనేయులు, పూరి వజ్రలింగం, మిరియాల రాజయ్య, శివ, జూలూరి కుమారస్వామి, కృష్ణ, జూలూరు బాలస్వామి జగదీశ్వర్, బికుమాండ్ల రాజు అనిల్, పసుపుల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేస్త్రీల సంఘం నుండి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



చిన్నంబావి,మండలం సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి) చిన్నంబావి, వనపర్తి జిల్లా : పెద్ద దగడ గ్రామానికి చెందిన మేస్త్రీల సంఘం సభ్యుడు పోతగంటి స్వాములు వారం రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసి తోటి మేస్త్రీలు కుటుంబానికి అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో మేస్త్రీల సంఘం తరపున మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో సహచర సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలబడడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.సహృదయంతో సహాయం అందించిన మేస్త్రి లందరికీ గ్రామ కాలనీ వాసులు , స్వాములు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్12:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొడువాటి భీమప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జవాన్ కమ్మరి మహిపాల్..మృతుడి కుటుంబానికి రూ.2016 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ప్రస్తుతం ఖాజీపూర్ గ్రామంలో ఎవరు చనిపోయిన వారి యొక్క కుటుంబానికి 2016 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నారు.ఈ కార్యక్ర మంలో సి.చంద్రప్ప,జన్ను,లాలప్ప,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం

**పొందిన ఏడుకొండలుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులను నమోదు చేయాలి**

**తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చిన అప్పటి నర్వ మండల తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి**

**చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతాం**

**మాదిగ రిజర్వేషన్ పోరాట స్వామి తనయుడు డిమాండ్**



నర్వ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి ఎస్సీలమని మాదాసి కురువ యువకుడు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం చేస్తున్న ఏడుకొండల పై వెంటనే చర్యలు చేపట్టాలని నర్వ మండల తాసిల్దార్ గారికి మెమోరాండం అందజేశారు. నారాయణపేట జిల్లా,నర్వ మండలం, యాంకి గ్రామానికి చెందిన డి ఏడుకొండలు ప్రస్తుతం మాగనూరు మండలంలోని అడవి సత్యారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారు. 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా హాల్ టికెట్ నెంబర్ : 2621130 (ఎస్సీ) షెడ్యూల్డ్ కాస్ట్ జనరల్ కేటగిరీలో స్టేట్ ర్యాంక్ 26199లో ఎంపిక అయ్యాడు. నిజానికి ఈయన బీసీ కురవ సామాజిక వర్గానికి చెందినప్పటికీ మోసపూరితంగా అప్పటి నర్వ మండల తహసిల్దార్ మరియు సంబంధిత అధికారుల ద్వారా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది ఉద్యోగంలో చేరాడు...కావున తప్పుడు కుల ధ్రువీకరణ పై విచారణ చేపట్టి ఈయనను వెంటనే ఉద్యోగంలో నుండి తొలగించి, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులను నమోదు చేయాలని మరియు తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చినటువంటి 2018కి ముందు ఉన్న నర్వ మండల తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ విషయం పై గత 5 నెలలుగా అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు కార్యవర్గం డిప్యూటీ కలెక్టర్ గారికి మెమోరాండం ఇచ్చినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకుండా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగ విధిని నిర్వహిస్తున్న ఏడుకొండల పై చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %మీరా% జిల్లా అధ్యక్షులు గుడిసే వెంకటయ్య , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నర్వ మండల ఇన్చార్జి జీర్గల్ నగేష్ మాదిగ. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శరణప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టా నర్సింలు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ దండు రామాంజనేయులు లంకన్ గ్రామ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు బుడ్డన్న యాంక గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు రాములు నర్వ గ్రామా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కట్టా వెంకటేష్ కటా నరసింహులు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు వీ నర్సింలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య తెలిపారు

## చిన్నారులకు నిత్యం పౌష్టికాహారం అందించాలి

**-కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనిలోని అంగన్వాడీ కేంద్రాన్ని,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేసి,ఆహార పదార్థాలు,వంటగది,భోజన పద్ధతులపై ఆరా తీశారు. చిన్నారులకు ఇచ్చే బాలామృతం,పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అంగన్వాడి టీచర్లను ఆదేశించారు.అంగన్వాడీ సిబ్బందిని పలకరించి,కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సదుపాయాలపై పూర్తి వివరాలు తెలుసుకుని చిన్నారులకు,గర్భిణులకు,పాలిచ్చే తల్లులకు అందిస్తున్న ఆహార పదార్థాలను, బాలామృతం ప్యాకెట్లు,గుడ్లను పరిశీలించి వాటి ఎక్స్పైరీ పరిశీలించి గడువు ముగియకముందే ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని,ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని,చిన్నారులకు పోషకాహారం నిరంతరం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గుడ్ల పరిమాణాలు పెద్దగా ఉండేలా ముందుగానే చూసుకొని గుడ్లను తీసుకోవాలన్నారు.వంటగదిని పరిశీలించి వంట సామాగ్రి పరిశుభ్రతను గమనించారు.గర్భిణులకు, చిన్నారులకు ఏ రకమైన భోజనం అందిస్తారు,ఏ సమయానికి భోజనం ఇస్తారు,మెనూ వివరాలను సిబ్బంది నుండి సేకరించారు.పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించి,ఆకర్షణీయంగా ఉండే,ఆసక్తి కలిగించే ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని,పిల్లలకు ఆనందం కలిగించే ఆటలు, విద్యతో పాటు వినోద సామగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు.కేంద్రంలో ఉన్న చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి వారు వినిపించే పాటలను ఆసక్తిగా విని,పిల్లలు చురుకుదనంతో పాల్గొనడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల సంఖ్య, గర్భిణుల సంఖ్య,లబ్ధిదారుల వివరాలను తెలుసుకుని అవసరమైతే కొత్త ఆట వస్తువులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం షెడ్యూల్డ్ కులాల కళాశాలవసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించి,ఎంత మంది విద్యార్థులు గృహంలో నివసిస్తున్నారు,వారు క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్తున్నారా అనే వివరాలపై ఆరా తీసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వార్డెన్‌ను ప్రశ్నించి వసతి గృహానికి కావలసిన మౌలిక సదుపాయాలను వసతి గృహ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై కలెక్టర్ అనుకూలంగా స్పందిస్తూ, విద్యార్థుల సౌకర్యం కోసం అవసరమైన సదుపాయాలను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట,నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి,సిడిపిఓ,అంగన్వాడి సిబ్బంది, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.